ఉగాది శుభాకాంక్షలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 8: రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. శ్రీక్రోధి నామ తెలుగు కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని అన్నారు. మన సంప్కృతి సంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ఆకాంక్షించారు.

స్వామివారికి మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, ఏప్రిల్ 8: కీసరగుట్ట భవానీ రామలింగేశ్వరస్వామివారికి గర్భాలయంలో సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని వేదపండితులు నిర్వహించారు. శివభక్తులు స్వామివారికి పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 8: ఎండాకాలంలో నీటి ఎద్దడిని అధిగమించడానికి నీటిని పొదుపుగా వాడుకోవాలని జిల్లా భూగర్భ జల అధికారి కె.రేవతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భూగర్భ జల మట్టాలు గత సంవత్సరం కంటే ఈ సారి తగ్గాయని,ప్రజలు వాల్టా చట్టం ప్రకారం బోరు బావులు నిర్మించుటకు అనుమతి తీసుకోవాలని ఆమె సూచించారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం..

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మచ్చబొల్లారంలోని దర్గాలో ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,

గ్రీన్‌హిల్స్‌కాలనీలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 8: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుందామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మచ్చ బొల్లారంలోని దర్గాలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో ఆరిఫ్, రమేశ్, రాజు, మల్లేశ్‌గౌడ్, పాషా, పరమేశ్, మల్లేశ్‌గౌడ్, లక్ష్మణ్‌యాదవ్, శోభన్‌బాబు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ గ్రీన్‌హిల్స్‌కాలనీలో సోమవారం ఎండీ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, తదితరులు ముస్లిం మత పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే..

● ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

ఘట్‌కేసర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

ఘట్‌కేసర్,ఏప్రిల్ 8: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే ఎదరువుతున్నాయని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఘట్‌కేసర్‌లో ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రజలకు అప్పుడే నీటి కష్టాలు వచ్చాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఏ కష్టం రానివ్వకుండా సీఎం కేసీఆర్ ముందుగానే జాగ్రత్తలు తీసుకునే వారని అన్నారు. రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు కొత్త బట్టలు, కనీసం ఇఫ్తార్ విందును ఈ ప్రభుత్వం ఇవ్వకపోవడంపట్ల ప్రభుత్వానికి వారిపై ఏ పాటి ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు.

ఎంపీగా గెలుపించండి : రాగిడి

మల్కాజిగిరి ఎంపీగా గెలుపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముస్లింలను కోరారు. మల్లారెడ్డికి ఇచ్చిన మద్దతు తనకు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు,రైతు సంఘం డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, సీహెచ్ ధర్మారెడ్డి, మండల బీఆర్ఎస్ కార్యదర్శి కొండల్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకుడు భిక్షపతి గౌడ్,హరిశంకర్,అన్నుబాయి,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు.

ప్లేస్‌మెంట్ కోసం.. ఫస్టియర్ నుంచే ప్లానింగ్ ఉండాలి

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న హీరో సుహాస్

మేడ్చల్, ఏప్రిల్ 8: విద్యార్థులు ఇంజినీరింగ్‌లో చేరిన మొదటి ఏడాది నుంచే గమ్యం దిశగా అడుగులు వేస్తూ వ్యక్తిగతంగా ఎదగాలని జేన్‌టీయూ రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్ వార్షికోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకుంటూ చివరి సంవత్సరం వచ్చే వరకు లక్ష్యానికి చేరువ కావాలన్నారు. బలమైన సంకల్పం ఉంటే కష్టమైన గమ్యాన్ని తప్పకుండా చేరుకోగలుగుతారన్నారు. నైపుణ్యాలను పెంపొందించుకొని, ఉద్యోగాలు సంపాదించవచ్చని, సృజనాత్మక ఆలోచనలతో 10 మంది ఉపాధి కల్పించే స్థాయికి ఎదగవచ్చని చెప్పారు. వార్షికోత్సవం సందర్భంగా సుహాస్, పాయల్ రాధాకృష్ణ, రాశీసింగ్ హీరో, హీరోయిన్లుగా నటించిన ప్రసన్న వదనం, యువ చంద్రకృష్ణ, అనన్య నాగళ్ల హీరో హీరోయిన్లుగా నటించిన పోట్టెలు సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ప్రసన్నవదనం నటీ నటులు సుహాస్, పాయల్‌రాధాకృష్ణ, రాశీసింగ్, డైరెక్టర్ అర్జున్ తమ సినిమా గురించి ప్రమోషన్ నిర్వహించారు. ఆట, పాటలతో విద్యార్థులను ఉర్రుతలూగించారు. అలాగే పోట్టెలు బృందం యువచంద్ర కృష్ణ, నోయల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి విద్యా సంస్థల చైర్మన్ భద్రారెడ్డి, సీఎంఆర్ యాజమాన్య కమిటీ సభ్యులు శ్రీశైలంరెడ్డి,భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు నారాయణ, జంగారెడ్డి పాల్గొన్నారు.

మద్యం మత్తులో కూలీ ఆత్మహత్య

శామీర్‌పేట,ఏప్రిల్ 8: మద్యం మత్తులో ఓ వలస కూలి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఒడిస్సాకు చెందిన పింటు సాహూ(24) భార్యతో బతుకుదెరువు కోసం మండలంలోని మజీద్‌పూర్‌కు వచ్చాడు. కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఇంట్లో నుంచి డబ్బులు తీసుకెళ్లిన సాహూ మద్యం మత్తులో ఇంటికి చేరుకున్నాడు. డబ్బుల విషయంలో భార్య, అత్తతో గొడవపడ్డాడు. దీంతో సాహూ వారిని ఇంట్లోంచి బయటకు గెంటేసి డోర్ పెట్టుకున్నాడు. ఎంతకూ డోర్ తీయకపోవడంతో స్థానికుల సహాయంతో డోర్‌ను బద్దలుకొట్టి చూశారు. అప్పటికే చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. 108 అంబులెన్స్, పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

శామీర్‌పేట, ఏప్రిల్ 8: మండలంలోని బాబాగూడలో సోమవారం మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 118 మందికి చర్మ వ్యాధులు, మోకాళ్లు, నడుము నొప్పులు, ఊపిరితిత్తులు, థైరాయిడ్‌లతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. 38 మందిని దవాఖానకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైద్యులు రత్నదీప్, జీవన్, బబిత, మేఘన, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, జ్యోష్న పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం..: డీసీ

మల్కాజిగిరి, ఏప్రిల్ 8: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హెచ్‌ఎంటీ ఆఫీసర్స్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, పార్క్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ డీసీకి నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, స్వామి, నారాయణ, ప్రమోద్, బాబు, కేశవ్, వీరారెడ్డి, బుచ్చిరెడ్డి, బ్రహ్మం, నరేశ్, ఎలిమాస్‌రెడ్డి, మహాదేవ గుప్త తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ సికింద్రాబాద్ ఎంఎంటీఎస్‌కు ఏడాది పూర్తి

ఎంఎంటీఎస్ ట్రైన్‌కు పూలమాల వేసి స్వీట్లు పంచుకుంటున్న అసోసియేషన్ సభ్యులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 8: సబర్బన్ ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ సికింద్రాబాద్ మార్గంలో నడుస్తున్న ఎంఎంటీఎస్ ట్రైన్ ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రథమ వార్షికోవత్సవాన్ని నిర్వహించారు. సోమవారం మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో ఎంఎంటీఎస్ ట్రైన్‌కు పూలమాల వేసి అనంతరం లోకో పైలెట్‌కు, ప్రయాణికుల సంఘం ప్రధాన కార్యదర్శి నూర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మల్కాజిగిరి సీతాఫల్‌మండి మార్గాన్ని డబుల్ లైన్ చేస్తున్నందుకు రైల్వే ఆర్‌వీఎన్‌ఎల్ అధికారులకు అసోసియేషన్ తరుపున కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవీస్వామి, శంకర్‌రావు, యస్‌ఐఆర్‌పీ రవిశంకర్ సింగ్, మురళికృష్ణ, ప్రసన్న, నాని పాల్గొన్నారు.

సాయం కోరితే... కార్డు మార్చి రూ.1.73 లక్షలు డ్రా

బాధిత మహిళ పుణ్యవతి

మేడ్చల్, ఏప్రిల్ 8 : ఏటీఎం నుంచి కార్డు డబ్బులు డ్రా చేసేందుకు సాయం చేయమని కోరిన మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ప్రబుద్ధుడు ఆమె ఖాతాను కొల్లగొట్టాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. ఈఏడాది జనవరి 27న మండల పరిధిలోని పూడురు గ్రామానికి చెందిన వర్గంటి పుణ్యవతి మేడ్చల్ పట్టణంలోని యాక్సిస్‌బ్యాంక్ ఏటీఎం వద్దకు డబ్బులు డ్రా చేసేందుకు వెళ్లింది. అక్కడ కన్పించిన ఓ యువకుడిని ఏటీఎంలో నుంచి డబ్బులు డ్రా చేసి ఇవ్వాలని కోరింది. ఆమె కోరిక మేరకు తన వద్ద ఎస్‌బీఐ ఏటీఎం కార్డు పిన్ నంబరు తెలుసుకొని రూ. 4వేలు డ్రా చేసి ఇచ్చాడు. ఆ తర్వాత ఆమె ఏటీఎం కార్డును తన వద్ద ఉంచుకొని, తనఏటీఎం ఆమె చేతిలో పెట్టాడు. దీన్ని గుర్తించని పుణ్యవతి ఆ కార్డు తీసుకొని ఇంటికి వెళ్లిపోయింది.

సదరు ఏటీఎం తీసుకున్న వ్యక్తి అప్పటి నుంచి డబ్బులను డ్రా చేస్తూ వస్తున్నాడు. రూ. 3వేల నుంచి మొదలు రూ. 9 వేల వరకు పలు దఫాలుగా డ్రాచేస్తూ వచ్చాడు. ఈనెల 6 వరకు ఖాతాలో ఉన్న మొత్తం డబ్బులను ఊడ్చేశాడు. మొత్తం రూ.1.73వేలు డ్రా చేశారు. నాలుగు రోజుల క్రితం జరిగిన మోసాన్ని గుర్తించిన బాధితురాలు బ్యాంకుకు వెళ్లి స్టేట్‌మెంట్ తీసుకుంది. జరిగిన మోసంపై పుణ్యవతి తన కుటుంబ సభ్యుల సాయంతో సోమవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

సింగరేణి కాలరీస్ సీఎండీ బలరాం

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఎన్నికైన హుస్సేన్‌నాయక్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 8: గిరిజన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సింగరేణి కాలరీస్ సీఎండీ బలరాం అన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్‌గా హుస్సేన్‌నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయనను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్ రాంమోహన్ రావు, రైల్వే అధికారులు నాగ్య, తౌర్య, వెంకన్న, శ్రీనివాస్‌నాయక్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు పివి రమణ, జాతీయ ప్రధాన కార్యదర్శి హరి రామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజ, జాతీయ కోశాధికారి యామిని కుమార్, రామచంద్ర రావు, శ్రీనివాసులు, రాధ, స్వప్న, నాగార్జున, పీక్ల, గొల్ల రమేశ్, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

మేధోపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ అండ్ డీన్ యోగేశ్వరి

కీసర, ఏప్రిల్ 8: కీసర మండలం రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పాఠశాల్లో విద్యార్థులకు సోమవారం వృత్తి పరమై ఎంపికపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీట్స్ పిలానీ సీనియర్ ప్రొఫేసర్ అండ్ డీన్ అడ్మిన్‌స్ట్రేషన్ యోగేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోధకులకు సంబంధించి వృత్తి పరమైన మార్గదర్శకాలను విద్యార్థులకు వివరించారు. మేధోపరమైన సామర్థ్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ బాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుచరితరాయ్, అకాడమిక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమోద్‌శ్యామ్ జోయిస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయిస్తాం..

రామకృష్ణ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, ఏప్రిల్ 8: చర్లపల్లి డివిజన్ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటా యించి పనులు చేపడుతున్నా మని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రామకృష్ణ కాలనీలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా రామకృష్ణకాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ, రహదారుల నిర్మాణం పనులు చేపట్టనున్నామని ఆమె తెలిపారు. కాలనీలో మంచినీటి సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు రాంప్రసాద్‌యాదవ్, రమేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా ఉగాది వేడుకలు

క్రోధినామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన ప్రముఖులు

ఉప్పల్, ఏప్రిల్ 8: నాచారంలోని దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ ఆవరణలో సోమవారం ఉగాది వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దస్తులు ధరించి, ఉగాది విశిష్టతను తెలియ జేసేలా కార్యక్రమం చేపట్టారు. చీఫ్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ పవన్ కె.సాంబ, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుమ మీనన్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ, మణికంఠ, రమ్య, జానకి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఉగాది వేడుకల్లో పాల్గొన్న దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ చిన్నారులు

పంచాంగం ఆవిష్కరణ

నేరేడ్‌మెట్ : వినాయకనగర్ డివిజన్ వినోభానగర్‌లోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వాసవి ఆర్యవైశ్య సేవాసమితి, ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం సంయుక్తంగా 2024 ఉగాది క్రోధినామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి మండలాధ్యక్షులు డీ. అశోక్‌గుప్త, గజవాడ మానిక్ ప్రభుగుప్త, పోకల శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు తాటిపల్లి శ్రీనివాస్‌రావు, మాదం శెట్టి అశోక్ గుప్త, వీరేశం, శ్రీనివాస్, విశ్వేశ్వర్, జీవీఎస్ మూర్తి, సంతోష్, లక్ష్మీపతి, కిరణ్ కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం..

ఉప్పల్, ఏప్రిల్ 8: ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్‌లోని ఆయన నివాసంలో ప్రజాదర్బార్‌లో భాగంగా పలువురు కాలనీవాసులు సోమవారం ఆయనను కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి, వినతిపత్రాలు అందజేశారు.

పార్టీ గెలుపునకు సమష్టిగా పనిచేద్దాం..

ఉప్పల్, ఏప్రిల్ 8: మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీజేపీ విజయం తథ్యమని ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీజేపీ నాయకులు తాడూరి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బీజేపీలో చేరిన తాడూరి శ్రీనివాస్‌ను నాచారం డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు సోమవారం కలిశారు. ఈసందర్భంగా పార్టీలో చేరికను స్వాగతిస్తూ, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా పనిచేద్దామని అన్నారు.ఈకార్యక్రమంలో పద్మారెడ్డి, మోహన్‌రెడ్డి, అశోక్ ముదిరాజ్, నవీన్‌కుమార్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 8: దమ్మాయిగూడ మున్సిపాలిటీలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాజమల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో నీటి సమస్య ఉంటే వార్డు ఆఫీసర్ బి.సంగయ్య సెల్ నంబర్ 9154075624 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

దొంగలు అరెస్టు

ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న పోలీస్ అధికారులు

మల్కాజిగిరి, ఏప్రిల్ 8: చోరీలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. సూర్యనగర్‌లో నివసిస్తున్న సురేందర్‌రెడ్డి శనివారం రాత్రి ఇంటి బయట నిల్చున్నాడు. గుర్తు తెలియన ఇద్దరు యువకులు వచ్చి సురేందర్‌రెడ్డిపై దాడిచేసి మెడలోని బంగారు గొలుసు, సెల్ ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సోమవారం ఇందిరాగాంధీ చౌరస్తావద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న అల్వాల్‌కు చెందిన వరికొప్పుల జంపన్న, పాల మోని గౌతంను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. ఇప్పటికే జంపన్న అల్వాల్, మహాలక్ష్మి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన చోరీ కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. వీరి నుంచి ఒక తులం బంగారు గొలుసు, బైకును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని ఇద్దరిని రిమాండుకు తరలించారు.

జవహర్‌నగర్‌లో యువకుడు అదృశ్యం

జవహర్‌నగర్, ఏప్రిల్ 8: యువకుడు అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... జవహర్‌నగర్ ముత్తుస్వామికాలనీలో పొట్లపలి పాండు, భార్య శకుంతల, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. స్థానికంగా ఇస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. కుమారుడు చంద్రశేఖర్(26) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటివద్దనే ఉంటున్నాడు. ఈనెల 4న తల్లిదండ్రులు పనిమీద బయటకు వెళ్లగా కుమారుడు చంద్రశేఖర్ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో చంద్రశేఖర్ ఆచూకీ కోసం అంతటా వెతికినప్పటికీ సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అప్రమత్తంగా ఉండాలి

కాచిగూడ, ఏప్రిల్ 8 : సైబర్ నేరగాళ్ల విష యంలో అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులు ఆర్థిక లావాదేవీల వివరాలు అడిగితే స్పందించవద్దని, బ్యాంకు రుణాలు ఇప్పిస్తానని, విద్యుత్ బిల్లు కట్టలేదని మోసాలకు పాల్పడున్నారని, దీంతో మీ బ్యాంక్ ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆర్. వెంకట్‌గోపాల్

శామీర్‌పేట, ఏప్రిల్ 8 : నీటి ఎద్దడిపై సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పరిష్కార చర్యలు చేపట్టాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆర్.వెంకట్‌గోపాల్ సూచించారు. తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం హెచ్‌ఎం డబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ,నీటి సరఫరా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా విషయమై పురపాలక సంఘం కార్యాలయంలో శ్రీనివాస్‌చారి పర్యవేక్షణలో ప్రత్యే